TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 64 | సోమవారం 21-10-2024 | పేజీలు : 5 | వెల :4/-



బిష్ణోయ్‌కి ఏడాది

## రూ. 40 లక్షల ఖర్చు!

_సల్మాన్‌ఖాన్ హత్యకు ప్లాన్ చేసి వెలుగులోకి లారెన్స్ బిష్ణోయ్

-ప్రస్తుతం జైలులో ఉన్నా అక్కడి నుంచే కార్యకలాపాలు

-యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే నేర సామ్రాజ్యంలోకి అడుగులు

హర్యానా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసిన లారెన్స్ తండ్రి

2లో



## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## - 12 మంది దుర్మరణం

# రిస్క్ చేస్తేనే...సక్సెస్ సాధ్యం

- మీరెక్కడున్నా హైదరాబాద్ ను, తెలంగాణను ప్రమోట్ చేయండి: సీఎం రేవంత్ రెడ్డి
- గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి
- గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందేనని స్పష్టీకరణ







**హైదరాబాద్ :**ఎంతటి గొప్ప నాయకుడికైనా ధైర్యం చాలా ముఖ్యం, గొప్ప పనుల్లో రిస్క్ తప్పదు, రిస్క్ తీసుకోకుండా ఫలితం సాధించలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో ఆదివారం ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ ద్వారా మీ అందరిని కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది ఐఎస్‌బీ ఎంచుకున్న లీడర్ షిప్‌ఇన్ న్యూ ఇండియా థీమ్ అంశంపై తన ఆలోచనలను పంచుకున్నారు. రిస్క్ లేకుండా ఏదీ సాధించలేం..ఐఎస్‌బీలో అసాధారణ విద్యార్థులు చదువుతున్నారని, అందరూ తెలివిగల వారేనని ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకత్వ లక్షణాలను వివరిస్తూ.. తన జీవితంలో రాజకీయాల నుంచి నాయకత్వం గురించి నేర్చుకున్నానని సీఎం రేవంత్ తెలిపారు. నాయకత్వానికి తెలివితేటలు, నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వం అవసరమని.. వీటితో పాటు కొన్నిసార్లు అదృష్టం కూడా అవసరమన్నారు.కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన వారసత్వం ఉంది. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి గొప్ప నాయకులే ఇందుకు ఓ ఉదాహరణ అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకే ఈ నాయకత్వ వారసత్వం ఉందన్నారు. గొప్ప పనుల్లో నిమగ్నం కావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందేనని.. రిస్క్ తీసుకోకుండా ఏ ఫలితం సాధించలేమని సీఎం స్పష్టం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ) నాయకత్వ సదస్సుకు హాజరయ్యారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

ఐఎస్ బీ ఈ ఏడాది 'నవ్య భారతదేశంలో నాయకత్వం' అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్ బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్ ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్ బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు.

### ఇంటర్ విద్యార్థిని మృతిపై

## సీఎం చంద్రబాబు విచారం

- ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణకు ఆదేశాలు
- నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులకు సూచన
- మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికలా ఉండాలన్న సీఎం



ప్రేమోన్మాది దాడిలో ఇంటర్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దారుణంపై ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణకు ఆదేశించారు. కడప జిల్లా బద్వేల్ లో ఇంటర్ విద్యార్థినిపై ఓ యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థినిని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ యువతి కన్నుమూసింది. విద్యార్థినిపై దాడి విషయం తెలిసి సీఎం చంద్రబాబు నుంచి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, చికిత్స గురించి తెలుసుకున్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న యువతి ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడం విచారకరమని అన్నారు. కేసు విచారణకు సంబంధించి అధికారులకు సీఎం ప్రత్యేక సూచనలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడమంటే హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా శిక్షించడమే అన్నారు. నేరస్తుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి ఓ హెచ్చరికలా ఉండేలా ఈ నేరస్తుడికి శిక్ష పడాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఉన్మాది పెట్రోలు దాడిలో గాయపడిన బాలిక మృతి.. నిందితుడి అరెస్ట్**

స్నేహితుడి చేతిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థిని (16) మృతి చెందింది. ఆ ఘటనకు కారణమైన ప్రేమోన్మాది విఘ్నేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కడపలోని ఓ హోటల్‌లో వంట మాస్టర్‌గా పనిచేస్తున్న విఘ్నేశ్‌కు ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని (16)తో చిన్న నాటి నుంచి స్నేహం ఉంది. అతడికి ఇప్పటికే వివాహం కాగా, భార్య ప్రస్తుతం గర్భవతి. అయినప్పటికీ విద్యార్థినితో స్నేహం కొనసాగించాడు. ఈ క్రమంలో శనివారం ఆమెకి ఫోన్ చేసి తనను కలవాలని కోరాడు. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దాంతో ఆమె కళాశాల నుంచి ఆటోలో బయలుదేరగా, విఘ్నేశ్ మధ్యలో అదే ఆటో

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు... ఆయనను అనడానికి వీల్లేదు

-అలయ్ బలయ్ నిర్వహించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి

హాజరైన కేటీఆర్

-రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు

-ఆడపిల్లలను మోసం చేసినవాడు లబాగుపడడు అంటూ వ్యాఖ్యలు

-ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి




2లో

# భార్య కౌన్సిలర్ హోదాలో... పగ్గాలు మాత్రం భర్త చేతిలో





-కొంపల్లి 12వ వార్డులో జరిగే అక్రమాలకు అండగా కౌన్సిలర్ భర్త

-మా భార్య కాదు... నేను కౌన్సిలర్ నేను చెప్పిందే వేదం

- అక్రమాలపై ప్రశ్నించిన విలేఖరును చంపేనంటూ బెదిరింపులు

- నా మాటే వేదం నేను చెప్పిందే శాసనం అంటున్న కౌన్సిలర్ భర్త

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 20 :**కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్, టిజిఎన్ కేబుల్ ఛానల్ లో రిపోర్టర్ గా పని చేస్తున్న ప్రవీణ్ రాజు అనే వ్యక్తిని చంపేస్తానని బెదిరించాడు. దీంతో టిడబ్ల్యుజెఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ భర్త ప్రవీణ్ పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఎచ్ విజయవర్ధన్, ఎస్సై ప్రవీణ్ లకు ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. నార్త్ ఎంసీఎల్ సర్వే నెంబర్ 105/ఎఫ్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న అక్రమ బిల్డింగ్ పై వివరణ ఇవ్వాలని కొంపల్లి మున్సి పల్ కమిషనర్ ను రిపోర్టర్ ప్రవీణ్ రాజు కోరాడు .

దీంతో కొంపల్లి 12వ వార్డులో జరుగుతున్న అక్రమ కట్టడంపై స్థానిక కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్, రిపోర్టర్ ప్రవీణ్ రాజుకి కాల్ చేసి మున్సిపల్ కమిషనర్ ని కలవొద్దు, వివరణ తెలుసుకోవా లంటే తనను కలవాలని ఫోన్ లో చెప్పాడు. ఆ క్రమంలో గురువారం సాయంత్రం కౌన్సిలర్ భర్త రిపోర్టర్ ప్రవీణ్ రాజుకు ఫోన్ చేసి తన గెస్ట్ హౌస్ కి రమ్మని పిలిచి,తన స్నేహితులతో కలిసి మధ్యపానం సేవిస్తూ, గతంలో కుక్క పిల్లవాడిని కరిచిన సంఘటనలో కొందరు కొంపల్లి కమిషనర్ పై పీఎస్ లో ఫిర్యాదు చేస్తే నువ్వు ఎలా వార్త రాస్తావు, అక్రమంగా నిర్మిస్తున్న భవ నానికి సంబందించిన బిల్డింగ్ విషయంలో వివరణ ఇవ్వాలని కమిషనర్ ని ఎందుకు కలుస్తున్నావ్, కమిషనర్ ఫోన్ చేసి ప్రవీణ్ అనే రిపోర్టర్ తో మాట్లాడమని చెపితే నిన్ను ఇక్కడికి పిలిపించాను,ఇంకో సారి నా ఏరియాలో ఏం జరిగినా వార్తలు రాయొద్దు,నీ పేరు నాకు వినిపియ్యొ ద్దు,వినిపిస్తే నేను 99 శాతం మంచోడిని కాదు.నేను తలుచుకుంటే ఇక్కడ నుంచి భయటికి పోలేవు,నిన్ను లేకుండా చంపే స్తానని భయభ్రాంతులకు గురి చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని, అతనితో పాటు అతని స్నేహితులు మరో ముగ్గురు కూడా గంట సేపు ఇబ్బందులకు గురి చేశారని బాధితుడు తెలిపారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్, అతని స్నేహితులు అదే విధంగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి తో తనకు ప్రాణహాని ఉందని, తనను వారి నుండి పోలీస్ అధి కారులు కాపాడాలని కోరుతూ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ప్రవీణ్ ఇతర విలేకర్లు ఫిర్యాదు చేశారు అదేవిదంగా విలేకర్లు మాట్లాడుతూ మీరు చేసే అక్రమాలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది మా డ్యూటీలో భాగంగా మా పని మేము చేసాం అంత మాత్రాన మమల్ని చంపేస్తా అని బెదిరిస్తారా ఇంకా ఇలా ఎంత మంది అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేసారు సీఐ తక్షణమే వారిపై చెర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు.

# గ్రూప్-1, ముత్యాలమ్మ ఆలయం ఘటనలతో హైదరాబాద్ అట్టుడుకుతోంది: కిషన్ రెడ్డి





పలు హిందూ పండుగలపై ఆంక్షలు విధించారని, కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. హిందువులపై ఎందుకీ వివక్ష వైఖరి? అంటూ ధ్వజమెత్తారు.

ఇక, గ్రూప్-1 అభ్యర్థులపైనా లాఠీలు ఝళిపించారని, ఇంతకంటే దారుణం ఉంటుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో తన మొండి వైఖరి వీడాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు హైదరాబాదులోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను పరిశీలించారు. టెర్మినల్ పనులు ఇప్పటివరకు దాదాపు 98 శాతం పూర్తయ్యాయి. తన పర్యటన సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మరో నెల రోజుల్లో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. త్వరలోనే ఈ భారీ టెర్మినల్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని తెలిపారు.

అత్యాధునిక సదుపాయాలతో కూడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను రూ.430 కోట్ల భారీ వ్యయంతో నిర్మించారు. దీన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారు. కాగా, తెలంగాణకు మూడు మేజర్ రైల్వే టెర్మినల్స్ ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లిలో రూ.430 కోట్లు, సికింద్రాబాద్ లో రూ.715 కోట్లు, నాంపల్లిలో రూ.429 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ లో 20 రైళ్లు ఆగే సదుపాయం ఉందని అన్నారు. గూడ్స్ రైళ్లు కూడా ఇక్కడే అన్ లోడ్ చేసుకునే సౌకర్యం ఉందని చెప్పారు. చర్లపల్లి టెర్మినల్ పూర్తయితే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రద్దీ తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. అయితే, చర్లపల్లి నుంచి నగరంలోకి కనెక్టివిటీ పెంచాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకోసం, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు... ఆయనను అనడానికి వీల్లేదు

నేడు దసరా సమ్మేళనం అలయ్ బలయ్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరైన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి చెప్పేది ప్రతిదీ అబద్ధమేనని అన్నారు. ఒకటి, రెండు కాదు... అన్నీ అబద్ధపు హామీలే... మోసం చేస్తానని రేవంత్ రెడ్డి ముందే చెప్పాడు... అందుకే ఆయనను ఏమీ అనడానికి వీల్లేదు అంటూ కేటీఆర్ ఎత్తిపొడిచారు. "మహిళలకు తులం బంగారం అన్నాడు... ఏమైంది? గత 11 నెలల్లో 4 లక్షల వివాహాలు జరిగాయి... త్వరలో మరో 2 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఇప్పటికైనా తులం బంగారం ఇవ్వాలి. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని కూడా చెప్పాడు... ఆడపిల్లలను మోసం చేసినవాడు బాగుపడడు. ఇంట్లో వృద్ధులకు, కోడలికి పింఛను అన్నాడు... ఒక్కరికైనా ఇచ్చాడా? ఉచిత బస్సు ప్రయాణం అన్నాడు... ఆ ఉచిత ప్రయాణాల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ఈ 11 నెలల్లో ఒక్క మంచి పని అయినా చేశాడా? మంత్రిగా కూడా అనుభవం లేదు... ఏంచేస్తావంటే ఏముంది... గుంపు మేస్త్రీ మాదిరిగా పనిచేస్తా అన్నాడు! ఇప్పుడొచ్చి అందరి ఇళ్లను కూలగొడుతున్నాడు. సోనియా గాంధీని నాడు బలిదేవత అన్నాడు, రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నాడు... కాంగ్రెస్ పార్టీని కుంభకోణాల పార్టీ అన్నాడు.

ఇప్పుడు సోనియా గాంధీని దేవత అంటున్నాడు. రెండు పంటలకు కాదు, మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని రేవంత్ రెడ్డి గతంలో చెప్పాడు. కాంగ్రెస్ వస్తే రూ.15 వేలు ఇస్తాం అన్నాడు. కానీ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల చావు కబురు చల్లగా చెప్పాడు. రైతు భరోసా ఏదీ అంటే ఈ ఖరీఫ్ సీజన్ కు పైసలు లేవు అన్నాడు. ఖరీఫ్ రైతు భరోసా ఎగ్గొడుతున్నాం అంటూ సిగ్గులేకుండా చెప్పాడు. ఇప్పుడు రుణమాఫీ లేదు, బోనస్ లేదు... రైతు భరోసా రాదు. 25 సార్లు ఢిల్లీ వెళ్లాడు... 25 పైసలు కూడా తెచ్చుకోలేదు. రాష్ట్రమంతా నాశనం చేస్తున్నాడు. అశోక్ నగర్ లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నది సోషల్ మీడియాలో చూస్తున్నాం... కానీ ప్రధాన మీడియాలో చూపించడంలేదు. మరో రెండు నెలలు గడిస్తే ఏడాది అవుతుంది... ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలో ఇచ్చారో చెప్పాలి. రాహుల్ గాంధీ గతేడాది అశోక్ నగర్ వచ్చి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పలేదా? పిల్లలకు ఉద్యోగాల సంగతేమో కానీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. వీళ్లు ఇచ్చిన జీవో 29తో రిజర్వేషన్ల అంశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు ఆ విద్యార్థులను కొడుతున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలి... ఆ విద్యార్థుల్లోంచే మీ బాస్ లు (భావి ఐపీఎస్ లు) వస్తారన్న విషయం గుర్తుంచుకోవాలి" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. "గత ఎన్నికల్లో ఓటమిపాలవడానికి మనం కూడా చిన్న తప్పులు కొన్ని చేశాం. ఒక్కోసారి ఓటమి కూడా మంచిదే. మోసపోయామంటూ దసరా రోజున రాష్ట్రమంతటా ప్రజలు బాధపడ్డారు. అందరూ కేసీఆర్ ను గుర్తుచేసుకున్నారు" అంటూ కేటీఆర్ వివరించారు.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం .. 12 మంది దుర్మరణం

రాజస్థాన్:రాజస్థాన్‌లోని ధోల్‌పూర్ జిల్లాలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 12 మంది మృత్యువాత పడ్డారు. మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. టెంపోను స్లీపర్ బస్సు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బారీ నగరంలోని కరీం కాలనీ గుమర్ మొహల్లాకు చెందిన నహ్నూ, జహీర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి నిన్న బరౌలీ గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజయ్యారు. అనంతరం టెంపోలో రాత్రి తిరుగు ప్రయాణం అయ్యారు.సునిపూర్ గ్రామ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న టెంపోను ఎదురుగా అతి వేగంగా వచ్చిన స్లీపర్ బస్సు ఢీకొట్టింది. జాతీయ రహదారిపై వెళ్లే ఇతర వాహనాల డ్రైవర్లు వెంటనే ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మొత్తం 12 మంది మృతి చెందగా, వీరిలో తొమ్మిది మంది చిన్నారులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో బస్సు డ్రైవర్, క్లీనర్ కూడా ఉన్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఏడీఎఫ్ కమల్ కుమార్ జాంగిద్, సబ్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ దుర్గాప్రసాద్ మీనా, సర్కిల్ ఆఫీసర్ మహేంద్ర కుమార్ మీనా తదితర అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# బిష్ణోయ్‌కి ఏడాది రూ. 40 లక్షల ఖర్చు!

జైలు శిక్ష అనుభవిస్తున్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సంబంధించి ఆయన కుటుంబ సభ్యుడు ఒకరు సంచలన విషయాలు వెల్లడించారు. లారెన్స్ జైలులో ఉన్నప్పటికీ అతడి అవసరాల కోసం కుటుంబ సభ్యులు ఏడాదికి రూ. 40 లక్షలకుపైగా ఖర్చు చేస్తున్నారట. ఈ విషయాన్ని ఆయన బంధువు రమేశ్ బిష్ణోయ్ వెల్లడించారు.తమది తొలి నుంచి సంపన్న కుటుంబమేనని రమేశ్ తెలిపారు. లారెన్స్ తండ్రి హర్యానా పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేసినట్టు పేర్కొన్నారు. వారికి తమ గ్రామంలో 110 ఎకరాల భూమి ఉన్నట్టు తెలిపారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి న్యాయ విద్యను పూర్తిచేసిన లారెన్స్ గ్యాంగ్‌స్టర్‌గా మారతాడని తాము ఊహించలేదన్నారు. అతడెప్పుడూ ఖరీదైన దుస్తులు, బూట్లు ధరించేవాడని గుర్తుచేసుకున్నారు.బిష్ణోయ్ అసలు పేరు బాల్కరన్ బ్రార్. పాఠశాలలో చదువుతున్న సమయంలో తన పేరును లారెన్స్ బిష్ణోయ్‌గా మార్చుకున్నాడు. యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలోనే లారెన్స్ చెడు బాట పట్టాడు. డీఏవీ కాలేజీ గ్యాంగ్‌వార్‌లో అతడి ప్రియురాలిని ప్రత్యర్థి వర్గం సజీవ దహనం చేయడంతో పూర్తిగా నేరాల బాట పట్టాడు. అనుచరుడు సంపత్ నెహ్రాతో కలిసి 2018లో బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర పన్నడంతో దేశవ్యాప్తంగా అతడి పేరు మార్మోగింది.

లారెన్స్ ప్రస్తుతం జైలులో ఉన్నప్పటికీ అక్కడి నుంచే తన నేర సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నాడు. సింగర్ సిద్ధూ మూసేవాలా, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీపై దాడులకు అక్కడి నుంచే ప్లాన్ చేసి హతమార్చాడు.

# గాంధీ కుటుంబానికి వయనాడ్ కేవలం 'రెండో సీటు'

**-ఎన్‌డిఎ అభ్యర్థి నవ్య హరిదాస్ ఆరోపణ**

**-గాంధీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ టిక్కెట్లు ఇస్తోంది**



తిరువనంతపురం : కేరళలోని పర్వత నియోజకవర్గం వయనాడ్‌ను గాంధీ కుటుంబం కేవలం 'ఎంపిక' లేదా 'రెండవ సీటు'గా పరిగణిస్తోందని. ఈ సెగ్మెంట్ ప్రజలు ఈ విషయాన్ని ఇప్పుడు గ్రహించారని వయనాడ్ లోక్‌సభ ఎన్నికలకు ఎన్‌డిఎ అభ్యర్థి నవ్య హరిదాస్ ఆదివారం ఆరోపించారు. కోజికోడ్ కార్పొరేషన్‌లో రెండు సార్లు కౌన్సిలర్ అయిన నవ్య హరిదాస్ కోజికోడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, వయనాడ్ ఓటర్లు కోరుకునేది ఏమిటంటే తమకు మద్దతుగా నిలచి తమ సమస్యలను పరిష్కరించాలన్నది అని చెప్పారు. 'గాంధీ కుటుంబ ప్రతినిధిగా ప్రియాంక వస్తున్నారు. పార్లమెంట్‌లో వయనాద్ సమస్యలను లేవదీయడంలో గాంధీ కుటుంబం విఫలమైంది' అని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబ సభ్యులకు టిక్కెట్లు ఇస్తోందని కూడా రాజకీయ నేతగా మారిన టెకీ నవ్య హరిదాస్ విమర్శించారు. వచ్చే ఐదు సంవత్సరాల పాటు తమతో ఉంటారనే నమ్మకంతో వయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీకి అనుకూలంగా తీర్పు ఇచ్చారని, కానీ రాయబరేలిని నిలుపుకునే అవకాశం లభించినప్పుడు రాహుల్ వయనాడ్ నియోజకవర్గాన్ని వదలివేశారని ఆమె అన్నారు. దీనితో ఈ నియోజకవర్గం (గాంధీ కుటుంబం) కేవలం 'రెండవ సీటు'గా లేదా 'ఎంపిక'గా పరిగణిస్తున్నట్లు వయనాడ్ ప్రజలు ఇప్పుడు గ్రహించారని హరిదాస్ చెప్పారు.తన అభ్యర్థిత్వం ఆశ్చర్యకరమైనదని హరిదాస్ పేర్కొంటూ, నవంబర్ 13 ఎన్నికల్లో వయనాడ్‌లో పార్టీ వోట్ల వాటా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాల్లో రానున్న ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థుల జాబితాను బిజెపి శనివారం విడుదల చేయగా కాషాయ పార్టీలో యువ మహిళా నేత అయిన నవ్య హరిదాస్‌ను ఈ కీలక స్థానానికి పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. హరిదాస్ కార్పొరేషన్‌లో బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఉన్నారు, ఆమె మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా అని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

# ఇంటర్ విద్యార్థిని మృతిపై సీఎం చంద్రబాబు విచారం

ఎక్కాడు. ఇద్దరూ బద్వేలుకు పది కిలో మీటర్ల దూరంలోని పీపీకుంట చెక్‌పోస్టు వద్ద దిగి సమీపంలోని ముళ్ల పొదలోకి వెళ్లారు. ఆ తర్వాత అక్కడ ఏమి జరిగిందో ఏమో కానీ కొంతసేపటికి విఘ్నేశ్ .. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యాడు. కాలిన గాయాలతో ఆ విద్యార్థిని కేకలు వేయడంతో కొందరు మహిళలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన బాలికను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. పోలీసులు నాలుగు బృందాలను ఏర్పాటు నిందితుడి కోసం వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో గత రాత్రి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, 80 శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితురాలు ఈ ఉదయం మృతి చెందింది. వెండితెరపై తన నటనతో అందరినీ అలరించే అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ బుల్లితెరపై అన్‌స్టాపబుల్ సీజన్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ప్రసారమవుతున్న ఈ అన్‌స్టాపబుల్ సీజన్‌కు వచ్చిన స్పందన అంతా ఇంతా కాదు. ఈ కార్యక్రమంతో బాలకృష్ణ ఎంతో మంది కొత్త అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు సీజన్‌లను విజయవంతంగా పూర్తిచేసిన నందమూరి బాలకృష్ణ తాజాగా నాలుగో సీజన్ ఎపిసోడ్‌లకు శ్రీకారం చుట్టారు. ఇటీవల అల్లు అర్జున్‌తో ఒక ఎపిసోడ్ చిత్రీకరణ పూర్తిచేశారు.తాజాగా ఆదివారం నాడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు విచ్చేసి సీజన్-4 కు సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతిథిగా పూర్తిచేసిన ఈ కార్యక్రమం ఆహాలో ఈ నెల 25న రాత్రి 8:30 నిమిషాలకు స్ట్రీమింగ్ కానుంది. ఈ ఎపిసోడ్ బాలకృష్ణ-చంద్రబాబు మధ్య ఎంతో ఆసక్తికరంగా కొనసాగిందని, బాలకృష్ణ రాజకీయాలకు సంబంధించిన ప్రశ్నలు, ఎన్నికలకు ముందు ఉన్న పరిస్థితులు, ఇప్పుడు సీఎం అయిన తరువాత వచ్చిన మార్పులు ఇలా ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఇద్దరి మధ్య సంభాషణ కొనసాగిందని సమాచారం.

# దీపావళి షాపింగ్ చేయాలనుకుంటున్నారా..? ఇక్కడ చాలా వస్తువులు కేవలం రూ.1-2 లభిస్తున్నాయి..! పోటెత్తిన జనం





సదర్ బజార్ సస్తా మార్కెట్లో ఇప్పుడు అత్యంత ఖరీదైన వస్తువులు కూడా కేవలం ఒక్క రూపాయి నుండి రూ.100 ల లోపుగానే లభిస్తున్నాయి. ఇతర మార్కెట్లలో లభించే అనేక ఖరీదైన వస్తువులు ఇక్కడ కేవలం 5-10 రూపాయలకే లభిస్తాయి. ఇక్కడ లభించే కొన్ని వస్తువుల ధరలు తెలిస్తే మీరు షాక్ అవుతారు..

దీపావళి పండగ దగ్గర పడింది. ఇక మిగిలింది10 రోజులు మాత్రమే. ఇల్లంతా అలంకరిస్తేనే ఈ పండుగ కళ. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు మార్కెట్‌లో భారీగా షాపింగ్ చేస్తున్నారు. ఈ గృహోపకరణాలు, గృహాలంకరణ వస్తువుల, ఎలక్ట్రానిక్స్, పండుగ దుస్తులు, సౌందర్య సాధనాల నుండి ప్రతిదీ కొనుగోలు చేస్తారు. ఈ నేపథ్యంలో ఓ మార్కెట్‌లో నెలకొన్న రద్దీకి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట తీవ్ర దుమారాన్ని రేపింది. షాపింగ్ కోసం వచ్చిన జనాలతో మార్కెట్లో ఇసుక వేస్తే రాలనంత జనం ఉన్నారు. కాళ్లు పెట్టడానికి కూడా స్థలం దొరకడం లేదు. దీనికి సంబంధించిన షాకింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇందులో ఒకరినొకరు తోసుకుంటూ, ఊపిరాడకుండా ఉన్నటువంటి దృశ్యాలు కనిపించాయి. ఆడ,మగ తేడా లేకుండా లాగి తోసేసే పరిస్థితి దాపురించింది. ఇదంతా ఎక్కడ..? ఎందుకంత రద్దీ అనే విషయాల్లోకి వెళితే..ఇది ఢిల్లీలోని సదర్ మార్కెట్.. దీనిని సదర్ బజార్ అని కూడా పిలుస్తారు. ఇది ఆసియాలో దేశీయ వస్తువులకు అతిపెద్ద హెూల్‌సేల్ మార్కెట్. ఈ పురాతన మార్కెట్ పాత ఢిల్లీ నడిబొడ్డున ఖరీ బావోలి స్ట్రీట్‌కు పశ్చిమాన ఉంది. ప్రతిరోజూ ఇక్కడకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది కొనుగోలుదారులు, వ్యాపారులు, సందర్శకులు ఇక్కడకు వస్తుంటారు. ఈ భారీ మార్కెట్‌లో అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఇప్పుడు సదర్ బజార్‌లో ఇంత రద్దీ ఎందుకు అనే సందేహం కలుగొచ్చు..దీనికి చాలా కారణాలున్నాయి. అన్నింటిలో మొదటిది రోజువారీ అవసరాలన్నీ ఇక్కడ చాలా తక్కువ ధరలకు లభించే మార్కెట్ ఇది. ఇతర మార్కెట్లలో లభించే అనేక ఖరీదైన వస్తువులు ఇక్కడ కేవలం 5-10 రూపాయలకే లభిస్తాయి. రెండో కారణం దీపావళి పండుగ దగ్గర పడటం. ఇప్పుడు సదర్ బజార్‌లో ఎంతో ఖరీదైన గృహాలంకరణ, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు హెూల్‌సేల్ కంటే తక్కువ ధరలకు లభిస్తున్నాయి. దీంతో జనం విపరీతంగా ఎగబడి కొంటున్నారు. కిక్కిరిసిన జనాలతో మార్కెట్లో తొక్కిలాట జరిగింది.సదర్ బజార్ సస్తా మార్కెట్లో ఇప్పుడు అత్యంత ఖరీదైన వస్తువులు కూడా కేవలం ఒక్క రూపాయి నుండి రూ.100 ల లోపుగానే లభిస్తున్నాయి. దీంతో మార్కెట్‌కు జనం తాకిడి పెరిగింది. సదర్ బజార్‌లో మహిళల రద్దీ ఎక్కువగా ఉంది. కాస్మెటిక్ వస్తువులు, కృత్రిమ ఆభరణాలు చాలా తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. ఈ మార్కెట్‌లో బిందీ, మేకప్ వస్తువులు, మొబైల్ ఉపకరణాలు, స్టేషనరీ, బొమ్మలు, కిచెన్ వస్తువులు, టపాకాయలు తదితర నిత్యావసరాలన్నీ కిలో రూ.1 నుంచి రూ.20 వరకే లభిస్తున్నాయి. దీంతో మార్కెట్లో చీమలు కూడా దూరంతా జనం బారులు తీరారు.

ఇక్కడ లభించే కొన్ని వస్తువుల ధరలు తెలిస్తే మీరు షాక్ అవుతారు.. ఫేస్ క్రీమ్ రూ.5, మార్కెట్ ధర రూ.80- రూ.100, కృత్రిమ ఆభరణాలు రూ.5 నుంచి రూ.15, మార్కెట్ ధర రూ.50- రూ.250, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ సెట్ రూ.5 నుంచి రూ.15, అని కొందరు దుకాణదారులు పేర్కొంటున్నారు. దీని మార్కెట్ ధర, నెయిల్ పాలిష్ %-% రూ.1-3, మార్కెట్ ధర రూ.50-100, అలంకరణ వస్తువులు, బొమ్మలు, గృహోపకరణాల రోజువారీ వినియోగ వస్తువులు కిలోల లెక్కన అమ్ముతున్నారు.

సదర్ బజార్‌లో దాదాపు 40 వేల దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలన్నీ ఇరుకైన వీధుల్లో చాలా చిన్నవిగా ఉంటాయి. కానీ ఇక్కడ మీరు ఏ పరిమాణంలోనైనా మీకు కావలసిన వస్తువును సులభంగా పొందవచ్చు. సదర్ బజార్ ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుంది. మార్కెట్‌లోని దుకాణాలు ఆదివారాలు మాత్రం మూసి ఉంటాయి.

# తాజ్‌మహల్ వద్ద పర్యాటకులపై దాడులు..! ఎవరో తెలిస్తే ముక్కున వేలేసుకుంటారు..



ప్రపంచంలోని ఏడో వింత సమీపంలో ఈ తరహా ఏర్పాట్లను చూసి ఇక్కడికి వచ్చేవారు వాపోతున్నారు. తాజ్‌మహల్ వద్ద పర్యాటక శాఖ నిర్వహణ తీరుపై దేశ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రపంచ పర్యాటకులలో భారతదేశానికి ఎలాంటి ఇమేజ్ వస్తుందని ప్రశ్నిస్తున్నారు.ఆగ్రాలోని తాజ్ మహల్ దాని అందంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ స్మారక చిహ్నం తాజ్‌మహల్. ఆధునిక ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటి. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన ప్రియమైన భార్య ముంతాజ్ మహల్‌కు నిర్మించిన తెల్లని పాలరాతి సమాధి. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సందర్శించే వారసత్వ ప్రదేశం. తాజ్ మహల్ అందాలను చూసేందుకు దేశ, విదేశాల నుంచి సందర్శకులు తరలివస్తుంటారు. కానీ, ఇప్పుడు తాజ్‌మహల్ దగ్గరకు వెళ్లేవారు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొంతకాలంగా తాజ్‌మహల్ సందర్శనకు వచ్చే వారిపై దాడులు జరుగుతున్నాయి. అయితే, ఇక్కడకు వచ్చే పర్యాటకులపై దాడులు చేస్తుంది ఏ ఉగ్రవాదులు, దారీ దోపిడీ దొంగలు కాదు..! మరేవరు..?గత కొంతకాలంగా తాజ్‌మహల్ సందర్శన కోసం వచ్చే పర్యాటకులను కష్టాలు వెంటాడుతున్నాయి. తాజ్‌మహల్ పరిసరాల్లో విచ్చల విడిగా సంచరిస్తున్న వీధి కుక్కలు స్థానికులతో పాటు, పర్యాటకులకు ఇబ్బందిగా మారింది. ప్రతిరోజూ ఇక్కడకు వచ్చేవారు కుక్కల బెడదతో బెంబేలెత్తిపోతున్నారు. ఇక్కడ వీధికుక్కలను నివారించాలని నగర కార్పొరేషన్ కూడా పేర్కొంది. కానీ, పనులు మాత్రం రికార్డుల్లో మాత్రమే కనిపిస్తుంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 15న తాజ్ మహల్ చూసేందుకు వచ్చిన ఒక విదేశీ మహిళా పర్యాటకురాలిని వీధికుక్క వెంబడించింది. విదేశీ మహిళ పర్యాటకురాలిపై హఠాత్తుగా అక్కడున్న కుక్క విరుచుకుపడింది. ఆమెను కరిచేందుకు పైకి ఎగిరింది. అయితే అక్కడే ఉన్న గైడ్ ఎలాగోలా ఆమెను కుక్కకాటు నుంచి కాపాడాడు. సమీపంలో ఉన్న వ్యక్తులు దాన్ని వీడియో తీశారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, కొద్దిసేపటికే వైరల్‌గా మారింది.ఓ వైపు తాజ్‌మహల్ వద్ద వీధికుక్కలు, కోతులను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కార్పొరేషన్ చెబుతోంది. మరోవైపు ఇలాంటి ఘటనలతో పర్యాటకుల్లో భయం నెలకొంది. విదేశీ పర్యాటకుల ముందు వీధికుక్కల బెడదతో దేశ ప్రతిష్ట మసకబారింది. తాజ్ మహల్ లోపల చాలా కుక్కలు తిరుగుతూ ఉంటాయి. తాజ్‌మహల్‌ను సందర్శించే అనేక మంది ప్రయాణికులను ఈ కుక్కలు వేధిస్తున్నాయి. కొన్ని కుక్కలు పర్యాటకులకు చాలా దగ్గరగా వస్తుంటాయి. అవి ఆహారం కోసం వారి వెంటపడుతున్నాయి. తరచూ పర్యాటకులపై దాడి చేసి కరిచిన ఘటనలు కూడా అనేకం జరిగాయి. ప్రపంచంలోని ఏడో వింత సమీపంలో ఈ తరహా ఏర్పాట్లను చూసి ఇక్కడికి వచ్చేవారు వాపోతున్నారు. తాజ్‌మహల్ వద్ద పర్యాటక శాఖ నిర్వహణ తీరుపై దేశ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రపంచ పర్యాటకులలో భారతదేశానికి ఎలాంటి ఇమేజ్ వస్తుందని ప్రశ్నిస్తున్నారు.


మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 21 అక్టోబర్ 2024

## అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 20 :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు జిల్లా కలెక్టర్.అభిలాష అభినవ్ దంపతులు ముందుగా వీరికి ఆలయ వైదిక బృందం,దేవస్థానం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం ప్రత్యేక అక్షరాభ్యాసం మండపంలో కుంకుమార్చన పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా జిల్లా కలెక్టర్ దంపతులు అమ్మవా రిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మ వారి హారతి,తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదించారు. ఆలయ మర్యాదలతో అర్చక బృందం జిల్లా కలెక్టర్ దంపతులను శాలువాతో సన్మానించారు.

## పంటను సకాలంలో రైతులు అమ్ముకునేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలి -ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 20 :** కుంటాల మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి 2320 రూపాయలు , సాధారణ రకం ధాన్యానికి 2300 రూపాయలని ధర నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.మద్దతు ధర కంటే తక్కువ రేటుకు ధాన్యం కొన్నా, కొనూగోళ్ళ సమయంలో రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిం చాలని, మధ్యలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. రైతులు శ్రమ దోపిడికి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎండలు మండుతున్న నేపథ్యంలో హమాలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వారికి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.అనంతరం కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 66 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తాసిల్దార్, మాజీ ఎంపీపీ , పీఏసిఎస్ చైర్మన్, తాజా మాజీ, సర్పంచులు , ఎంపీటీసిలు, బీజేపీ మండల నాయకులు , కార్యకర్తలు , రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహా స్వామి ఆలయంలో చోరీ ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ అవినాష్ కుమార్ సీఐ గోపినాథ్





**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 20 :** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలోని ప్రసిద్ధ నర్సింహా స్వామి ఆలయంలో ఆదివారం వేకువ జామున దొంగతనం జరిగింది. ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు స్వామి వారి గర్భగుడి ప్రవేశ మార్గానికి గల తాళాలను పగులగొట్టి లోనికి వెళ్లి చోరికి పాల్పడ్డారు. నర్సింహా స్వామికి అలంకరించిన 3.5 కిలోల వెండి మకర తోరణంతో పాటు 29 తులాల కిరీటాన్ని దొంగలు అపహరించుకుపోయారు. అంతే కాకుండా గర్భగుడి ముందర గల హుండిని కింది భాగం నుంచి పగుల గొట్టి భక్తులు సమర్పించిన నగదును ఎత్తుకెళ్లిపోయారు. ఉదయం 9గంటల్ ప్రాంతంలో సంబంధిత చోరి ఘటన వెలుగు చూసింది. ఘటన స్థలాన్ని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్ లు పరిశీలించారు. ఆలయ పూజారులు, నిర్వాహకులతో మాట్లాడి చోరి ఘటన వివరాలు తెలుసుకున్నారు.




## విషవాయువులును గాలిలోకి వదులుతున్న పరిశ్రమలు



**- ప్రాణాలు పోతున్న పట్టించుకుని పిసీబీ అధికారులు**

**- ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి**

**- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు రవిసింగ్**

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 20 :** జీడిమెట్ల, బొల్లారం కాజిపల్లి, పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు రాత్రివేళ వర్షం పడితే చాలు ఏరులై పారుతున్న రసాయనలు విషవాయువులతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.. రాత్రి అయ్యింది అంటే చాలు కాలనీ, బస్తీలలో పొగమంచులా వాయువులు కమ్ముకుంటున్నాయి. ఈ వాయువులు పీల్చి అనేక మంది రోగాల బారిననపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రసాయన పరిశ్రమలను మూసివేయాలి అని డిమాండ్ చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.. కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ పరిశ్రమక వాడలో రసాయనఘాటుతో నిత్యం. ఇబ్బంది పడుతున్న ప్రజలు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం చలనం ఉండడం లేదు.. గతంలో పిసిబి కార్యాలయంలో పీరియడ్ చేస్తే కొంత సమయం కేటాయించి పట్టించుకునేవారు.. ఇప్పుడు ఎంత పిరియడ్ చేసిన నిమ్మకు నీరుఎత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం మరియు పిసిబి అధికారులు..వెంటనే స్పందించి విషవాయులను కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.

# భైంసా మార్కెట్లో రైతుల నిలువు దోపిడి








**మితిమీరిపోతున్న కమిషన్ ఏజెంట్లు ఆగడాలు**

**మార్కెట్ కంటాలు లేక మోసపోతున్న రైతులు**

**నగదు ఇవ్వాలంటే 1000 రూ. 30 రూపాయలు కట్**

**మామూలుగా తీసుకుంటున్న మార్కెట్ కమిటీ అధికారులు**

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 20 :** భైంసా మార్కెట్ లో. రైతులకు నిలువు దోపిడీ జరుగుతుంది. ముధోల్ నియోజకవర్గం లో వేలాది ఎకరాలల్లో సోయా పంట పండడంతో అమ్మకానికి రైతులు పంటను మార్కెట్ కు తెస్తే కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులను నిలువుగా దోచుకు తింటున్నారు. పంట అమ్మిన తర్వాత నగదు డబ్బులు ఇవ్వాలంటే 1000 కి 30 రూపాయలు కట్ చేస్తున్నారు. ఒక రైతు 25 క్వింటాళ్ల సోయా అమ్మితే లక్ష రూపాయలు కమిషన్ ఏజెంట్ వద్ద తీసుకోవాలంటే 3000 రూపాయలు కట్ చేసి ఇస్తున్నారు. అంటే ప్రతి నిత్యం భైంసాలో కోట్ల రూపాయ ల్లో మార్కెట్ జరుగుతుంది. అంటే కమిషన్ ఏజెంట్ దారులు రైతులకు కోటి రూపాయల నగదు ఇస్తే మూడు లక్షల రూపాయలు దోచుకుంటున్నారన్నమాట. ఈ తతంగమంతా నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, బహిరంగ రహస్యమైనప్పటికీ మార్కెట్ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. రైతు కష్టపడి పంట పండిస్తే, మార్కెట్ కు తెచ్చి అమ్ముదాం అనుకుంటే కమిషన్ ఏజెంట్ దారులు నిబంధనలకు విరుద్ధంగా రైతుల రక్తం తాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్టు. ఒక ఎకరంలో రైతు పంట పండిస్తే రైతుకు పెట్టుబడి ఖర్చులు పోను మిగిలేది ఎకరానికి పది నుంచి 15000 రూపాయలు మాత్రమే. కమిషన్ ఏజెంట్ దారులు ఆ రైతు నుండి వేళలో దోచుకుంటుంటే ఇక అధికారులు ఎందుకు ఉన్నట్టు%ా% ఇదిలా ఉంటే కొనుగోలుదారుల తీరు మరి అధ్వానం క్వింటాలు కు రెండు కిలోల కోత విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. వ్యాపారులు సిండికేట్ గా మారి ధరను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు రైతుల నుండి వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల పంటకు తూకం వేయాలంటే మార్కెట్ అధికారులు, మార్కెట్ కాంటాలు ఏర్పాటు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ ఏజెంట్లు తమ దుకాణాల ముందు సొంత కాంటాలను ఏర్పాటు చేసి తూకంలో మోసం చేస్తున్నారన్న ఆరోపణల సైతం ఉన్నాయి. అదేవిధంగా మార్కెట్ కమిటీ దడివాయిల ప్రమేయం లేకుండా తూకం వేస్తున్నారు.. తక్ పట్టి లో దడివాయి ల పేరిట వెళ్లిన డబ్బులు కమిషన్ ఏజెంట్లే వారి జేబుల్లో వేసుకుంటున్న మార్కెట్ కమిటీ అధికారులు ఎందుకు కిమ్మనడంలేదో అర్థం కావడం లేదు. ఇకనైనా అధికార యంత్రాంగం, స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు

# పిడుగుపాటుకు వ్యక్తికి గాయాలు



**మధిర ( మన వెలుగు ) అక్టోబర్ 20 :** బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి నాగేశ్వరరావు తన వ్యవసాయ భూమిలో కూలీలతో పత్తి తీయిస్తుండగా ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా మెరుపులతో సమీప ప్రాంతంలో పిడుగు పడింది. దీంతో నాగేశ్వరావు అక్కడికక్కడే కుప్పకూలి స్పృహ కోల్పోయాడు.వ్యవసాయ కూలీలు గ్రామస్తులకి సమాచారం ప్రథమ చికిత్స అందించి ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

- ప్రభుత్వ ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం
- ఆరోగ్యశ్రీ వార్డులో రోగులను సురక్షితంగా మరో వార్డుకు తరలింపు
- ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది






**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు ) అక్టోబర్ 20 :**కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాల ప్రకారం, ఆసుపత్రిలోని రెండవ అంతస్తులో ఉన్న ఆరోగ్యశ్రీ వార్డులో షార్ట్ సర్క్యూట్ వల్ల పొగలు కమ్ముకోవడం ప్రారంభమైంది. ఈ విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తమై, అక్కడ ఉన్న రోగులను సురక్షితంగా మరో వార్డుకు తరలించారు.అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందగానే వారు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ఈ ప్రమాదంలో వార్డులోని ఫర్నిచర్, రోగులకు సంబంధించిన ఫైల్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. వైద్య సిబ్బంది తొందరగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పినట్లు అధికారులు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపికైన ఎస్ఐ శ్యామ్ రాజ్




**మేడిపల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 20 :** తెలంగాణ పోలీస్ కు సంబంధించి జరిగిన మొట్టమొదటి డ్యూటీ మీటింగు ఎంపికైన జగిత్యాల జిల్లా మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్. తెలంగాణ రాష్ట్రం పోలీస్ నిర్వహించిన మొట్టమొదటి డ్యూటీ మీట్ కు సంబంధించి మొదటగా జిల్లాస్థాయి ఆ తర్వాత జోనల్ స్థాయి జరిగినటువంటి ఎగ్జామ్లలో ప్రతిభ కనబరిచి ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి డ్యూటీ మీటికీ జోన్ తరఫున జగిత్యాల జిల్లా నుండి మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ నందు రాష్ట్ర పోలీసులకు Scientific Aids to Investiga tation కి సంబంధించి ఐదు విభాగాలు ఫింగర్ ప్రింట్, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, క్రిమినల్ లా కి సంబంధించిన ఎగ్జామ్ లలో జగిత్యాల జిల్లా తరఫున పాల్గొన్న ఎస్ఐ శ్యామ్ రాజ్ ను జిల్లా స్థాయి అధికారులు అభినందనలు తెలిపారు. ఈ స్టేట్ లెవెల్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొంచి ఉన్న ప్రమాదం..పట్టించుకోని విద్యుత్ అధికారులు







**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 20 :** మెట్ పల్లి పట్టణం లోని 24 వ వార్డు పోచమ్మ వాడ మార్కండేయ మందిరం వెనకాల గల విద్యుత్ స్తంభం వార్డు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది స్తంభానికి చెందిన సపోర్టు వైరు ఎండిపోయిన చెట్టుకు కట్టడంతో ఏ క్షణాన విరిగి పడుతుందోనని వాడకట్టు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మొన్నటి వర్షాకాలంలో సపోర్టు వైరు కట్టిన చెట్టుకు కరెంటు సరఫరా అవుతుందని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని చెట్టు ఎండిపోయి శిథిలావస్తాలో ఉన్నదని ఏ క్షణాన చెట్టు లేదా కరెంటు స్తంభం జనాలపై పడి ఆస్తి నష్టం విద్యుత్ ఘాతం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వార్డు ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని 24 వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ఎత్తిపోతల పథకం బాసర ఇరిగేషన్ బావి వద్ద మోటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 20 :**ఎత్తిపోతల పథకం బాసర ఇరిగేషన్ బావి వద్ద మోటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే.అనంతరం ఇరిగేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ అనేది అన్నపూర్ణ దేవి లాంటిది అందరూ పంటలు తీసుకోవడానికి ప్రధాన మూల కారణం లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ బాగుంటే గ్రామము రైతులు అందరు బాగుంటా రని చెప్పడం జరిగింది. రైతులందరూ మంచి పంటలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం పాపహరేశ్వర శివాలయ స్వామి దర్శనం చేసుకున్నారు ఆలయం యొక్క నిర్మాణ పనులు ఎక్కడ వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.బాసర మండల కేంద్రానికి సంబంధించిన కేంద్రీయ విద్యాలయం, 30 పడకల ఆసుపత్రి కి కేటాయించిన భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ బాసర డెవలప్మెంట్ లో భాగంగా 30 పడకల ఆసుపత్రి కేంద్రీయ విద్యాలయం ఇలాంటివి గ్రామం పక్కనే డెవలప్మెంట్ అవ్వడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు బాసర స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సతీష్ రావు మాజీ జడ్పిటిసి సౌంగ్లి రమేష్ నూకం రామారావు మమ్మాయి గంగాధర్ బాసర ఎత్తిపో తల పథకం చైర్మన్ అజ్గర్ వైస్ చైర్మన్ నానం విజయ్ రాజు రాజన్న తదితరులు పాల్గొనడం జరిగింది అనంతరం ఇరిగేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసు కున్నారు లిఫ్ట్ ఇరిగేషన్ అనేది అన్నపూర్ణ దేవి లాంటిది అందరూ పంటలు తీసుకోవడానికి ప్రధాన మూల కారణం లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ బాగుంటే గ్రామము రైతులు అందరు బాగుంటారని చెప్పడం జరిగింది. రైతులందరూ మంచి పంటలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పాపహరేశ్వర శివాలయ స్వామి దర్శనం చేసుకున్నారు ఆలయం యొక్క నిర్మాణ పనులు ఎక్కడ వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. బాసర మండల కేంద్రానికి సంబంధించిన కేంద్రీయ విద్యాలయం, 30 పడకల ఆసుపత్రి కి కేటాయించిన భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారు బాసర డెవలప్మెంట్ లో భాగంగా 30 పడకల ఆసుపత్రి కేంద్రీయ విద్యాలయం ఇలాంటివి గ్రామం పక్కనే డెవలప్మెంట్ అవ్వడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు బాసర స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సతీష్ రావు మాజీ జడ్పిటిసి సౌంగ్లి రమేష్ నూకం రామారావు మమ్మాయి గంగాధర్ బాసర ఎత్తిపోతల పథకం చైర్మన్ అజ్గర్ వైస్ చైర్మన్ నానం విజయ్ రాజు రాజన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# సర్వ విఘ్నోప శాంతమూర్తి!

'ఓం గణానాం త్వా గణపతిగ్ం
హవామహే కవిం కవీనా ముపమశ్ర వస్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆ నః శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్.
ఓం మహా గణపతయే నమః.
– గణపతి స్తోత్రం

'దేవగణాలకు అధిపతివైన గణపతీ! నిన్ను స్తుతిస్తూ ఆహ్వానిస్తున్నాం. మేధావులలో మేధావిగా, ఉన్నతులలో అత్యున్నతమైన వాడివిగా, వేదాలకు ఆద్యునివిగా నిన్ను ఆరాధిస్తున్నాం. మా వినతులను ఆలకించి మమ్ము కటాక్షించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. నీకు నమస్కారం...'

ప్రస్తుత శ్వేత వరాహ కల్పంలో పేర్కొన్న విధంగా వినాయకుని పుట్టుక భాద్రపద శుద్ధ చవితి రోజున జరిగింది. పార్వతీదేవి తను అభ్యంగన స్నానం చేస్తూ, శరీరంపై ఉన్న మట్టితో చేసిన ఆకృతికి ప్రాణం పోసింది. అతనిని ద్వారానికి కాపలా పెట్టడం, అది తెలియక వచ్చిన శంకరుడు, తనను అడ్డగించిన ఆ బాలుని తలను ఖండించడం, తిరిగి పార్వతి ప్రార్థనను అనుసరించి గజముఖాన్ని అమర్చి ప్రాణం పోయడం... వినాయకుని పుట్టుక ఇతివృత్తంగా చెప్పబడింది. అందుకే, భాద్రపద శుద్ధ చవితిని వినాయకుని పుట్టిన రోజుగా జరుపుకుంటున్నాం. అలాగే, భాద్రపద బహుళ చతుర్థిని ఆయనకు గణాధిపత్యం లభించిన రోజుగా జరుపుతున్నాం.

**పుట్టుకలోనే పృథ్వీతత్తం!**

పార్వతీ దేవి శరీరపు మట్టినుండి వినాయకుడు ఆవిర్భవించాడు. ఈ కారణంగా వినాయకుని అర్చన సమయంలో 'మట్టి విగ్రహాన్ని' అర్చించడమే ఉత్తమంగా శాస్త్రాలు చెబుతున్నాయి. పార్థివ (మట్టి) గణపతిని పార్వతికూడా శ్రావణ శుద్ధ చతుర్థి నుండి భాద్రపద శుద్ధ చతుర్థి వరకు అర్చించినట్లుగా 'గణేశ పురాణం'లో పేర్కొన్నది. అంతేకాక, గణపతిది పృథ్వీ తత్త్వం. కాబట్టి, మట్టి విగ్రహాన్నే ఆరాధించాలని పురాణాలు చెపుతున్నాయి.

'ఆదౌ పూజ్యో గణాధిపః'. ఏ శుభ కార్యం సంకల్పించినా కార్య నిర్వహణలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించే వానిగా ముందుగా వినాయకుడిని అర్చిస్తుంటాం. అతడే అగ్రపూజలు అందుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. సృష్టి కార్యాన్ని ప్రారంభించే సమయంలో బ్రహ్మ ముందుగా గణపతిని పూజించినట్టు ఋగ్వేదాన్ని ఉదహరిస్తూ చెపుతారు. పురాణాల ప్రకారం విజ్ఞానానికి, తేజస్సుకు ప్రతీకగా గణపతిని చెపుతారు. పంచమ వేదంగా ప్రసిద్ధమైన 'మహాభారతాన్ని' వేద వ్యాసుడు చెపుతుండగా గణపతి లిఖించాడని చెప్పబడింది.

**సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం**

గణం అంటే సమూహం. గణాలతో నిండి వున్న ఈ సమస్త విశ్వానికి అధిపతి గణపతి. అలాగే, అహంకారానికి ప్రతీక అయిన 'ఎలుక'ను శాసించి వాహనంగా చేసుకున్న గణపతిని, మహా గణపతి, హరిద్రా గణపతి, స్వర్ణ గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, సంతాన గణపతి, నవనీత గణపతి అని 6 రూపాల్లో పూజిస్తారు. 'గణపతి అథర్వ శీర్షం' ఆయన్ని పరబ్రహ్మగా చెపుతుంది. 'నమస్తే గణపతయే... నీ ముందు అహంకార రహితమైన నా మనస్సును సమర్పిస్తున్నాను. హే గణపతీ! ఏదైతే సనాతనమో, ఏదైతే ఆది అంత్యాలు లేనిదో, అనిర్వచనీయమో, భావానికీ శబ్దానికీ అతీతమైందో 'అది' నీవే అయి ఉన్నావు. అన్నింటికీ కర్తవు, ధరించే వానివి, లయం చేసుకునే వానివి నీవే. నీవే బ్రహ్మమూ, సత్యానివీ. నీకు నమస్కరిస్తున్నాను. సకల వాక్సంబంధిత శక్తివి, జ్ఞానమూర్తివి, ఆనంద మయునివి నీవే. పరబ్రహ్మం, శాశ్వతమైన వానివి నీవే. ప్రత్యక్ష పరబ్రహ్మవూ నీవే. నీవే జ్ఞానానివి, నీవే విజ్ఞానానివి' అంటున్నది



'గణపతి అథర్వ శీర్షోపనిషత్తు'.

ఏకదంతుడు, నాలుగు చేతులలో పాశం, అంకుశం, దంతం (ఇది ఏనుగు దంతం, త్యాగానికి ప్రతీక), అభయ ముద్రను ధరించిన వాడు, ఎలుక వాహనాన్ని కలిగినవాడు, పెద్ద పొట్టను కలిగి వున్నవాడు, చాటల లాంటి చెవులను కలిగిన వాడు, రక్తవర్ణ వస్త్రాలను ధరించినవాడు, ఎర్రనైన సుగంధాలను పులుముకున్న శరీరం కలిగినవాడు, ఎర్రని పుష్పాలతో చక్కగా పూజింపబడేవాడు, భక్త కోటిపై అమితమైన అనుకంప (దయ) కలిగినవాడు ఎవరోకాదు, గణపతియే. ఇంతేకాదు, భగవంతుడైనవాడు, ఈ జగత్తుకు కారణమైనవాడు, అచ్యుతుడు (జారిపోని వాడు), సృష్టి ఆదిలోనే ఆవిర్భూతుడు, ప్రకృతి పురుషులకు కూడా పరమమైనవాడు ఇన్ని రకాలుగా ఎవరైతే ఉన్నాడో... ఆ మహా గణపతిని నిత్యం ఎవరైతే ధ్యానిస్తారో, వారు యోగులలో శ్రేష్ఠులుగా చెప్పబడతారు.

**ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక!**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**
**ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే?**

తెలుపు స్వచ్ఛతకు, సత్త్వగుణానికి చిహ్నం. ఆకాశమంతటా నిండి వున్నవాడు. సర్వవ్యాపకత కలిగినవాడు. చంద్రుని వంటి లేదా స్వచ్ఛమైన వర్ణం (యశస్సు) కలిగినవాడు, కాలస్వరూపుడు. నాలుగు దిక్కులను భుజాలుగా కలిగినవాడు. అవి శక్తికి నిదర్శనాలు. కాబట్టి, సృష్టిని ధరించి, భరించగలిగిన వాడు గణాధిపతి. నాలుగు భుజాలూ ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక. నిర్మలమైన (సంతుష్టమైన) ముఖం కలవాడు. తనను ధ్యానించడంతోనే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. అతనిని అద్భుత మూర్తిగానే కాక ఆద్యమూ, సర్వవ్యాపితమూ, సర్వజ్ఞానయుతమూ, సర్వశక్తి సమన్వితమూ అయిన అనంత శక్తిని సకల విఘ్నాలు శాంతింపచేయడానికి ప్రార్థించే విధానమిది. ఇది మన సంస్కృతిలోని ఉదాత్తతను తెలుపుతుంది.

**ఆ విజయం వెనుక...**


వినాయకుడు, కుమారస్వామి ఇరువురూ శివపార్వతుల సంతానం. వారిలో ఒకరిని గణాలకు అధిపతిని చేయాలని భావించారు. పిల్లలిరువురూ ఆ పదవి తమకే కావాలని కోరుకున్నారు. అంతర్గతమైన స్పర్ధ వారిమధ్య నెలకొన్నది. అంతర్గత వైరుధ్యాలు, స్పర్ధలు బయటకు రావాలి, వాటిని మూలలలో పరిష్కరించుకోవాలి. దానితో శాంతి అభ్యుదయం కలుగుతుంది. సాధారణంగా తల్లి బలహీనుని ఆదరిస్తుంది. తండ్రి సమర్థుని వైపు చూస్తాడు. పార్వతికి గణపతిలోని లోపాలు తెలుసు కాబట్టి, అతనికి ఈ పదవి రావాలని అనుకున్నది. శివునికి కుమారస్వామి సామర్థ్యం తెలుసు కనుక, అతనికి ఈ పదవిని ఇవ్వాలనుకున్నాడు. ఎవరైనా తమ సత్తా నిరూపించుకొని పొందాల్సిన పదవిని అందుకు విరుద్ధంగా 'పంచడం' సమంజసం కాదు. అయాచితంగా వచ్చిన ఏ ఫలితమైనా విలువను పొందదు. స్పర్ధతో తమ అర్హతను నిరూపించుకోవడం ద్వారా స్థాయి ఉన్నతీకృతమవుతుంది. శ్రేష్ఠత గుర్తింపును, అంగీకారాన్ని పొందాలి. అందుకే, ఆ ఆదిదంపతులు ఆలోచించారు. వారికి ఒక పరీక్షను పెట్టారు.

ముల్లోకాలలో ఉన్న పుణ్యనదులలో మూడుసార్లు స్నానం చేసి ముందుగా ఎవరు వస్తారో వారికే గణాధిపత్యాన్ని ఇస్తామన్నారు. వెంటనే కుమారస్వామి తల్లిదండ్రులకు నమస్కరించి తన నెమలి వాహనంపై తీర్థయాత్రలకు వెళ్ళాడు. వినాయకుడు మాత్రం కండ్లు మూసుకొని ధ్యానించాడు. ఆ స్ఫురణతో, అంకిత భావంతో, సమర్పణా భావనతో తల్లిదండ్రులకు ముమ్మార్లు భక్తితో ప్రదక్షిణం చేసి సాష్టాంగంగా నమస్కరించాడు. దానితో అతనికి ముల్లోకాలలోని నదులలో స్నానం చేసిన ఫలితం వచ్చింది. అలా గణాధ్యక్షుడయ్యాడు! దీంతో లోకానికి కుమారస్వామి కష్టించి పనిచేసే విధానం, గణపతి బుద్ధి కుశలత, చురుకుదనాలు నిరూపితమైనాయి. ఇవాళ భౌతిక విజయాలకు ఈ రెండూ అవసరమే. అలాగే, ఆధ్యాత్మిక సాధనలో కష్టమైనా సాధన చేయడం తప్పనిసరి. కనుక, అవరోధాలను అన్నింటినీ దూరం చేసుకోవాలి. అందుకు గణపతే శరణ్యం! ఈ పండుగలోని పరమార్థాన్ని, గణపతి తత్తంలోని అంతరార్థాన్ని తెలుసుకొని నిత్య జీవితంలో చురుకుగా ఉండటం, సృజనాత్మకంగా పనిచేయడం, సమర్థతను ప్రదర్శించుకోవడం వంటి వాటివల్ల ఐహిక ఆధ్యాత్మిక మార్గాలలో మనం విజయం సాధించగలుగుతాం. అందుకే, ఎప్పుడూ వచ్చే వినాయక చవితి అయినా, ఎప్పటికపుడు కొత్తగా ఆరాధించడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందుతాం.

ఐహిక కార్యంలో విజయమైనా, ఆధ్యాత్మిక లక్ష్యం చేరుకోవాలన్నా రెండు ప్రధానాంశాల తోడ్పాటు మనకు కావాలి. ఒకటి బుద్ధి, రెండవది సిద్ధి. విచక్షణ కలిగి, వివేచన చేయగలిగిన 'బుద్ధి'ని సాధించిన వ్యక్తికి కార్య'సిద్ధి' కలుగుతుంది. ఈ రెంటినీ అనుగ్రహించ గలిగిన దైవమే వినాయకుడు. ఎవరు ఇవ్వగలరు? ఉన్నవాడే ఇవ్వగలుగుతాడు. అందుకే, వినాయకునికి ఇరువురు భార్యలను చూపించారు. వారే బుద్ధి (సరస్వతికి ప్రతీక), సిద్ధి (లక్ష్మికి ప్రతీక). గణేశుడి ఆరాధనవల్ల సాధకునికి కలిగే ప్రయోజనాలు కూడా రెండు. ఒకటి క్షేమం. రెండవది లాభం. ఈ రెంటినే ఆయనకు ఇరువురు కుమారులుగా సూచించారు.

# సంసార వృక్షఫలం మోక్షమే!

భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన



గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు.

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది.

శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సరంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

### వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

### నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్ఎం1638, జేజీఎల్24423లే ఎక్కువ.

### బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్కట్కప్లై ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%


తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

### మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.




# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి.మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!